# EXPERIMENT – 1

# ELECTRICAL CONDUCTIVITY OF SUBSTANCES

**ఉద్దేశ్యము** : వివిధ పదార్థాల (లోహాలు / అలోహాలు) విద్యుత్ వాహకతను పరిశీలించుట.

**కావలసినవి** : విద్యుత్ తీగలు, 6 లేదా 9 ఓల్టుల బ్యాటరీ, 5 ఓల్టుల ఎల్.యి.డి. బల్బు, ఇనుప తీగ, అల్యూమినియం తీగ, జింక్ ముక్క, రాగి తీగ, కార్బన్ ముక్క, సల్ఫర్ పొడి, అయోడిన్, మెగ్నీషియం రిబ్బన్

**సిద్ధాంతం** : లోహాలు విద్యుత్ వాహకతను ప్రదర్శిస్తాయి. అలోహాలు విద్యుత్ వాహకతను ప్రదర్శించవు.







**విధానము** :

1. 6 వోల్టుల బ్యాటరీకి విద్యుత్ తీగలను కలపాలి.
2. ఒక వైపు తీగకు 5 ఓల్టుల ఎల్.యి.డి. బల్బును తీగతో కలపాలి.
3. రెండు తీగల స్వేచ్ఛా కొనలను ఇనుప తీగ యొక్క రెండు చివరలకు అనుసంధానం చేయాలి.
4. బల్బు వెలిగిందో ? లేదో పరిశీలించాలి. పరిశీలనను పట్టికలో నమోదు చేయాలి.
5. బల్బు వెలిగితే విద్యుత్ ప్రసరించినట్లు. వెలగక పోతే విద్యుత్ ప్రసరించనట్లు.
6. పై విధంగా ప్రయోగాన్ని అల్యూమినియం తీగ, జింక్ ముక్క, రాగి తీగ, కార్బన్ ముక్క, సల్ఫర్ పొడి, అయోడిన్, మెగ్నీషియం రిబ్బన్ లతో మరలా చేసి బల్బు వెలిగిందో? లేదో? పరిశీలించాలి.
7. ప్రతీసారి పరిశీలనలను పట్టికలో నమోదు చేయాలి.

ignitephysics.weebly.com

**పరిశీలనలు :**

| పదార్థం | లోహమా ? లేదా అలోహమా ? | బల్బు వెలిగిందా ?<br>లేదా<br>బల్బు వెలగ లేదా? |
|---|---|---|
| ఇనుప తీగ | | |
| అల్యూమినియం తీగ | | |
| జింక్ ముక్క | | |
| రాగి తీగ | | |
| కార్బన్ ముక్క | | |
| సల్ఫర్ పొడి | | |
| అయొడిన్ | | |
| మెగ్నీషియం రిబ్బన్ | | |

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

లోహ పదార్థాలు విద్యుత్ వాహకతను ..................................................................

అలోహ పదార్థాలు విద్యుత్ వాహకతను ..................................................................

**జాగ్రత్తలు :**

- 9 ఓల్టుల బ్యాటరీ అందుబాటులో లేకుంటే 1.5 ఓల్టుల బ్యాటరీని , 1 ఓల్టు ఎల్.యి.డి. బల్బును వాడవచ్చును.
- ప్రయోగం చేసేటపుడు జాగ్రత్త అవసరం.
- సల్ఫర్ వంటివి పట్టుకున్న తర్వాత చేతిని కడుక్కోవాలి.

**ఫలితము :** వివిధ పదార్థాల (లోహాలు / అలోహాలు) విద్యుత్ వాహకతను పరిశీలించుట జరిగినది.

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

ignitephysics.weebly.com